నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 04, డిసెంబర్ 2023




## ఒకే పార్టీ, ఒకే గ్రామం నుండి గెలుపొందిన ఇద్దరు ఎమ్మెల్యే లు...




3 లో..

# ఖమ్మం లో హస్తం హవా



**తుమ్మల నాగేశ్వరరావు**
కాంగ్రెస్.... ఖమ్మం నియోజకవర్గం.49,381 ఓట్ల మెజారిటీతో ఘణవిజయం.



**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
కాంగ్రెస్, పాలేరు నియోజకవర్గం.... 57,231 అత్యధిక మెజారిటీతో విజయం.



**మల్లు భట్టి విక్రమార్క(కాంగ్రెస్)**
మధిర నియోజకవర్గం... బి ఆర్ ఎస్ అభ్యర్థి పై 35 457మెజారిటీ తో గెలుపు.



**డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్.**
సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. 19463 ఓట్ల మెజార్టీతో గెలుపు



**మాళోత్ రాందాస్ నాయక్ ...**
( కాంగ్రెస్ ) వైరా నియోజకవర్గం ,33069 ఓట్లమెజారీతో విజయం.

5 లో..

# జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగింది






- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్
- ఒకే ఒక్క స్థానంలో గెలుపొందిన బిఆర్ఎస్
- జిల్లాలోని 5 స్థానాల్లో మూడు కాంగ్రెస్, ఒకటి సిపిఐ, ఒకటి బిఆర్ఎస్

2 లో..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్న్యూస్) -** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంచనాల మేరకు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అలాగే భద్రాచలం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్ధి ఒకరు మాత్రమే గెలుపొందారు. అంతేకాకుండా కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టిజెఎస్, ఎంఎల్ ప్రజాపంథా పార్టీల పొత్తులో బరిలో నిలిచిన సిపిఐ అభ్యర్ధి ఘన విజయం సాధించారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో అనూహ్యంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తులో సిపిఐ, ఆర్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్ధులు బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ అనివార్యమైంది. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ 3వ స్థానంలో నిలించింది. జిల్లా వ్యాప్తంగా 5 నియోజకవర్గాల్లో 7,75,109 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

# జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగింది






**– కొత్తగూడెంలో.... సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు**

కొత్తగూడెంలో నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన త్రిముఖ పోటీలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26,214 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,256 ఓట్లు సాధించి 3వ స్థానంలో సరిపెట్టుకున్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావు 52,973 ఓట్లు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. విజయం సాధించిన కూనంనేని సాంబశివరావు 79,187 ఓట్లు నమోదు కావడం జరిగింది. ఈ నియోజకవర్గంలో 1,86,347 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**– భద్రాచలంలో.... బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు గెలుపు**

భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యపై బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు 6319 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరావుకు 52,612 ఓట్లు రాగా, పొదెం వీరయ్యకు 46,293 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ నియోజకవర్గంలో మొత్తం 1,48,661 ఓటర్లు ఉండగా 1,17,447 ఓట్లు వినియోగించుకోవడం జరిగింది.

**– ఇల్లందులో.... కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు**

ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య 55,718 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియపై భారీ విజయాన్ని సాధించారు. కాగా కోరం కనకయ్యకు



1,05,365 ఓట్లు రాగా, మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియకు 50,230 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో 1,76,840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**– అశ్వారావుపేటలో.... కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ గెలుపు**

అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుపై 28,457 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణకు 74,420 ఓట్లు రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చాకు 45,965 ఓట్లు రావడం జరిగింది.

**– పినపాకలో... కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు**

పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 34,129 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుపై ఘన విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉండగా 1,58,978 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.






## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అభినందించిన ఇబ్రహీం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– నూతనంగా ఎన్నికైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ నేడు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం రాష్ట్రానికే శుభ పరిణామని అన్నారు. ప్రజల అభీష్టం మేరకే పాలన కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఇల్లందు, వైరా శాసన సభ్యులుగా కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్ లను గెలిపించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కూనంనేని ఘన విజయం



**– సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – 2023 తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి సిపిఐ అభ్యర్థిగా పోటీచేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు 26వేల 214 ఓట్లతో భారీ మెజార్టీతోఘన విజయం సాధించారు. మాజీ మంత్రి గత ఎమ్మెల్యే జలగం వెంకట్రావుపై విజయం సాధించారు. మొదటినుండి కూడా జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్ కు మెజార్టీ సాధించటం జరిగింది. మొత్తం 2లక్షల నలభై వేల ఓట్లకు గాను 1,85 ఓట్లు పోలయ్యాయి. పూనంనేని విజయంతో కొత్తగూడెం పాల్వంచ పట్టణ ప్రజలు కార్మికులు, కర్షకులు మహిళలు విద్యార్థి మేధావులు అందరూ కూడా సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు, కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు దయానంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కనగాల అనంత రాములు, సిపిఐ పార్టీ నాయకులు ముత్యాల విశ్వనాథం విషంశెట్టి పూర్ణచంద్రరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట లో జారె ఘన విజయం





## - ప్రత్యర్థి పై 28,457 ఓట్ల మెజార్టీ తో గెలుపు

చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రేస్ అభ్యర్థి జారె ఆదినారాయణ ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించారు. నియోజకవర్గం లోని అశ్వారవుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల పరిధిలో 184 పోలింగ్ సెంటర్లలో 1,55,961 మంది ఓటర్లున్నారు. వీటిలో 1,35,501మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆదివారం పాల్వంచ లోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ లో జరిగిన ఓట్ల లెక్కిపులో 14రౌండ్ లలో కాంగ్రేస్ అభ్యర్ధి జారె మాదినారాయణ కు 74,420 ఓట్లు లభించగా ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి మెచ్చానాగేశ్వరావుకు 45,963 ఓట్లు వచ్చాయి. మెచ్చా పై జారె ఆదినారాయణ 28,457ఓట్ల ఆధికత్యతో గెలుపొందారు. పోస్టల్ బ్యాలెట్ తోపాటు ప్రతి రౌండ్ లోను జారె ఆదినారాయణకు మెజార్టీ లభించింది.

**- నాది ప్రజా విజయం... జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటాను. గ్రామా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాను. నన్ను మెజార్టీ తో గెలిపించిన ఐదు మండలాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ ఘన విజయం

## - నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్) - అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన జారే ఆదినారాయణ సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు పై అఖండ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ విజయపు ఢంకాతో దూసుకుపోతున్న క్రమంలో రాష్ట్రంలోనే మొదటి విజయంగా అశ్వారావుపేట స్థానం నుండి జారే ఆదినారాయణ గెలుపును ఎన్నికల అధికారులు ప్రకటించడం జరిగింది. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా నూతనోత్సాహం నెలకొంది. సంబరాల్లో మునిగి తేలారు. ఇక జారె ఆదినారాయణ విషయానికొస్తే జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలోని గండుగులపల్లి లో 1983 జూలై 8న ఓ సామాన్య కుటుంబంలో జారె సత్యనారాయణ- చుక్కమ్మ దంపతులకు జన్మించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి 2003లో అశ్వారావుపేట మండల పరిధిలోని సున్నం బట్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా తొలి నియామకం పొందారు. ఆనాటి నుండి విద్యార్థులను విద్యాపరంగా క్రీడలపరంగా మనోధైర్యం కల్పిస్తూ వారిని ఉన్నత స్థానాలలో నిలిపి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అప్పటి ప్రభుత్వాలు 2006, 2012 సంవత్సరాలలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డులతో పాటు మరికొన్ని రాష్ట్రస్థాయి అవార్డులు జారే ఆదినారాయణ కు దక్కాయి. 2007 సంవత్సరంలో తన మేనమామ కుమార్తె అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుని వరలక్ష్మిని ఆయన వివాహం చేసుకున్నారు. కాగా వీరికి లాస్య, సచిన్ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. తన మేనమామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావడం, జారెకు కూడా పేద ప్రజల పట్ల తనుకున్న సేవాగుణం అతన్ని రాజకీయాల వైపు దారి మళ్ళించింది. ఈ నేపద్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో భార్య వరలక్ష్మి సహకారంతో పలు కార్యక్రమాల్లో పాల్గొని నియోజకవర్గంలో ప్రజా సేవ చేయడానికి గాను ఆయన తన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి రాజకీయ క్షేత్రంలో తిరిగారు. ఇందులో భాగంగా 2014లో టిఆర్ఎస్ పార్టీ జారే ఆదినారాయణ కు అశ్వారావుపేట నియోజకవర్గ





ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా ఆయన ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ పార్టీతో కలిసి అడుగులు వేస్తూ ప్రజలలో తిరగసాగారు. ఈ నేపథ్యంలో 2018 ఎన్నికలలో ఆయనకు టికెట్ రాకపోయిఇ నప్పటికి ఆయన మాత్రం పార్టీని వీడకుండా పార్టీలోనే ఉంటూ కష్టపడి పనిచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది ని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యొక్క సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా వారికి అందే ప్రోత్సాహకాలను అందిస్తూ ప్రజలతో మమేకమై ఉండేవారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతే కాకుండా ఫిజియోథెరపీ తెలిసిన ఆయన పలువురికి ఉచితంగా వైద్యసేవలు చేస్తూ సలహాలు ఇచ్చేవారు. ఈ క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా జారే ఆదినారాయణ కు మంచి గుర్తింపు దక్కింది. ఏ గ్రామానికి వెళ్ళినా ఆయన అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ తిరుగుతూ ఉండేవారు. ప్రతి ఒక్కరి పేరు గుర్తుపెట్టుకుని అన్న, తమ్మి, అక్కడ అను పలకరిస్తూ రాజకీయ క్షేత్రంలో తనదైన సైలిలో హలో గుడ్ మార్నింగ్, హలో గుడ్ ఈవ్నింగ్ అనే కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోరు. ఆయన





చేసిన సేవలను గుర్తించుకొని నియోజకవర్గంలో కొంతమంది గృహాల్లో ఆయన ఫోటో పెట్టుకుని పూజిస్తున్నారంటే ఆయన గొప్పతనం మనం అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడిగా గుర్తింపు పొందిన జారే ఆదినారాయణ పొంగులేటి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం ఆయనతో పాటే జారే కూడా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో ఇదే సంవత్సరంలో చేరడం జరిగింది. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బలోతానికి జారె విశేషంగా కృషి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తిరిగారు. ఈ క్రమంలో అనుకున్నదే తడవుగా పొంగులేటి సహకారంతో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ టికెట్టు వరించింది. ఈ క్రమంలో ఆయన గెలుపే లక్ష్యంగా దూసుకుపోయి ఎన్నికల్లో పాల్గొని దాదాపు 29వేల మెజార్టీతో గెలుపొందారు. ప్రజాభిమానంతో విజయదుంధుభి మ్రోగించిన జారె ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యేగా ప్రజలకు మరిన్ని సేవలు చేస్తూ ముందుకు దూసుకుపోవాలని ఆశిద్దాం.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - పినపాక, ములుగు నియోజకవర్గాలలో నియంతృత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు అనుకూలంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు భారత ముస్లిం గుండాల మండల కమిటీ అధ్యక్షుడు ఎస్కే సాహెబ్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు బొబ్బిలి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో సీతక్క ఓటమే లక్ష్యంగా కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి అనేక ప్రలోభాలకు గురిచేసిన ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన అసెంబ్లీ టైగర్ సీతక్కను ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించుకున్నారన్నారు.ధన బలం ముందు జన బలంతో సీతక్క విజయం సాధించారన్నారు. అదేవిధంగా పినపాకలో అరాచకత్వానికి వ్యతిరేకంగా ప్రజలు పాయం వెంకటేశ్వర్లు ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నారని అన్నారు. చైతన్యవంతమైన ములుగు, పినపాక నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కూనంనేని విజయానికి దమ్మపేట సిపిఐ సంబురాలు..



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) - కొత్తగూడెం నియోజకవర్గం సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కర్ రావు ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి విజయం సాధించిన కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఒకే పార్టీ, ఒకే గ్రామం నుండి గెలుపొందిన ఇద్దరు ఎమ్మెల్యే లు...

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామం నుండి ఒకే పార్టీ నుంచి, ఇద్దరు ఎమ్మెల్యేలు ఎన్నికైన అరుదైన సంఘటన ఈనెల 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో చోటుచేసుకుంది. గండుగులపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రివర్యులు, అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందగా, అదే గ్రామానికి చెందిన జారే ఆదినారాయణ అశ్వరావుపేట నియోజకవర్గం నుండి పోటీ చేసి ఆయన కూడా అత్యధిక మెజార్టీతో తన ప్రత్యర్థి అయినా మెచ్చా నాగేశ్వరావుపై గెలుపొందారు మండలంలోని ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఒకే పార్టీలో ఉండి గెలుపొందడం మండలంలో హాట్ టాపిక్ గా మారింది. ఒకే మండలానికి చెందిన ఇద్దరు శాసనసభ్యులుగా ఉండటం మండల అభివృద్ధికి సహకరిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు.





# జిల్లాలో బిఆర్ఎస్‌కు తిరుగులేని షాక్















**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ సిపిఐ పార్టీల పొత్తులో ఉభయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నిలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్, టిజెఎస్, సిపిఎం, టిడిపి, ప్రజాపంథా పొత్తులో నిలిచిన సిపిఐ అభ్యర్థిని గెలిపించడంలో కూడా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అగ్రభాగాన నిలిచారు. అనూహ్యంగా భద్రాచలం మినహా మిగిలిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో ఓటమి పాలయ్యారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**– భారీ మెజార్టీతో కొత్తగూడెం ఎమ్మెల్యేగా విజయం సాధించిన కూనంనేని**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్, టిజెఎస్, సిపిఎం, టిడిపి, ప్రజాపంథా పార్టీల పొత్తులో బరిలో నిలిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26,214 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, ఎఐఎఫ్‌బి అభ్యర్థి జలగం వెంకటరావులపై ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,256 ఓట్లు సాధించి 3వ స్థానంలో సరిపెట్టుకున్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావు 52,973 ఓట్లు సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు. విజయం సాధించిన కూనంనేని సాంబశివరావు 79,187 ఓట్లు నమోదు కావడం జరిగింది. కాంగ్రెస్ పొత్తులో సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయడం వలన విజయాన్ని కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్‌లో తమకే టిక్కెట్ వస్తుందని ఆశించిన నాయకులు అసంతృప్తిలో ఉన్నప్పటికి కార్యకర్తలు కష్టించి పనిచేశారు. ఆ పార్టీకి సాంప్రదాయ ఓటింగ్ సిపిఐ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేస్తారా... లేదా అన్న అనుమానాలు ఉన్నప్పటికి ఆ అనుమానాలు అన్ని కూనంనేని గెలుపుతో పటాపంచాలయ్యాయి. నాయకులు కొంతమంది పార్టీ వీడినప్పటికి సీనియర్ నాయకులు నాగా సీతారాములు మాత్రం కూనంనేని గెలుపుకు ఎంతగానో కృషి చేశారని చెప్పవచ్చు.

**– భారీ మెజార్టీతో ఇల్లందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్య ఘనవిజయం**

గత నెల 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి పోటీ చేసిన కోరం కనకయ్య 55,718 ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని బానోతు హరిప్రియ హార్సింగ్ నాయక్‌పై ఘనవిజయం సాధించారు. కోరం కనకయ్యకు 1,5365 ఓట్లు రాగా బానోత్ హరిప్రియ నర్సింగ్ నాయక్ కు 50,230 ఓట్లు వచ్చాయి. ఓట్ల లెక్కింపు మొదటి రౌండ్స్ నుండి హరిప్రియపై కోరం కనకయ్య ఆధిక్యతను ప్రదర్శిస్తూనే వచ్చారు. తొలుత బయ్యారం మండలానికి చెందిన ఓట్ల లెక్కింపు నుండి ప్రారంభం కాగా మొత్తం 18 రౌండ్లు లెక్కింపు జరిగాయి. టేకులపల్లి, కామేపల్లి ,ఇల్లందు మండలాల్లో బిఆర్ఎస్‌కు ఎక్కువ ఓట్లు పడతాయనుకున్న రాజకీయ పరిశీల కుల ఊహాగానాలు కూడా తలక్రిందులయ్యాయి. ప్రభుత్వంపై మార్పు కోరుకున్న ఇల్లందు నియోజకవర్గ ప్రజలు తమదైన శైలిలో తీర్పు ఇచ్చారని భావిస్తున్నారు. ఆదివాసీల ఓట్లు కోరం కనకయ్యకు పడకుండా చీల్చాలనుకున్న కొందరు ఇండిపెండెంట్‌ల ఆశలు కూడా ఫలించలేదు. ఎన్నికలకు రెండు రోజుల ముందే కాంగ్రెస్ గాలి రాష్ట్రంలో వీచడంతో ఆ ప్రభావం ఇల్లందు నియోజకవర్గంపై కూడా పడిందని పలువురు అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం ప్రయత్నించిన ఆశవాహులు ఓట్లను చీల్చుతారేమోనని అనుకున్న భ్రమలు కూడా కనుకయ్య గెలుపుతో తొలగిపోయాయి. ప్రజా తీర్పు ముందు ఎవరి ఆటలు కూడా సాగలేదన్నది ఎన్నికల్లో స్పష్టంగా కనబడింది. ఎవరు ఊహించని రీతిలో కోరం కనకయ్యకు మెజార్టీ రావడంతో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత అర్థమయిపోయింది. 2014 లో కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన కోరం మళ్లీ 2023లో అదే కాంగ్రెస్ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**– భద్రాచలం అభ్యర్థిగా బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయకేతనం**

భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయకేతనం ఎగురవేశారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై 6319 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. భద్రాచలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు తినిపించుకొని, బాణసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. భద్రాచల నియోజకవర్గంలోని 5 మండలాలలో మొత్తం 1,48,661 ఓట్లు ఉండగా 1,17,447 ఓట్లు పోలయ్యాయు. వీటిలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు 52,612 ఓట్లు సాధించి గెలుపొందగా, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య 46,293 ఓట్లతో రెండవ స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం గెలుపొందిన వెంకట్రావు 2018 ఎన్నికలలో పొదెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. పట్టణంలో ప్రముఖ వైద్యులు కావడం, గతంలో ఓడిపోయారానే సానుభూతి, సేవా భావం కలిగి ఉండటంతో వెంకట్రావుకు భద్రాద్రి ప్రజలు తీర్పు ఇచ్చారు.... ప్రస్తుతం గెలుపొందిన వెంకట్రావు 2018 ఎన్నికలలో ఉదయం వీరయ్య చేతిలో చిత్తుగా ఓడిపోయారు పట్టణంలో ప్రముఖ వైద్యులు కావడం గతంలో ఓడిపోయారు... అనే సానుభూతి సేవాభావము కలిగి ఉండడంతో వెంకటరావుకు భద్రాద్రి ప్రజలు అవకాశం కల్పించారు.. ఇది బిఆర్ఎస్ విజయం అనేకంటే అభ్యర్థి విజయం అని చెప్పాలి... భద్రాచల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు విస్మరించిన భద్రాచలంలో బిఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కట్టడం విశేషం తాజా ఎమ్మెల్యే వీరయ్య ప్రతిపక్ష కాంగ్రెస్ ఉండి భద్రాది అభివృద్ధికి నిధులు తీసుకు రాకపోవడం వలన వీరయ్య ఓటమి చూశారు... వెంకట్రావు మొట్టమొదటిసారిగా తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు... విజయం ఆనవాయితీ రాష్ట్రంలో అధికారం చేపట్టే పార్టీకి చెందిన అభ్యర్థి భద్రాచలంలో గెలవక పోవడం ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ... ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ మరొకసారి తెల్లం గెలుపుతో నిరూపించిందని పలువురు అనుకుంటున్నారు... రాష్ట్రంలో అధికారం చేపట్టి పార్టీకి చెందిన అభ్యర్థి భద్రాచలంలో గెలవకపోవడం ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో 2014 ఎన్నికల నుండి ఈ ఎన్నికల వరకు 3 ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు మాత్రమే టిఆర్ఎస్ గెలుచుకుంది...

**– తెల్లంవెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారా....?**

భద్రాచలంలో గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని పలువురు రాజకీయ వ్యక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.... పొంగులేటి అనుసరినిగా పేరుఉన్న తెల్లం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వెళ్లి ఎమ్మెల్యే టిక్కెట్టు రాదనే మళ్ళీ యూ టర్న్ తీసుకొని బిఆర్ఎస్ గూటికి వచ్చారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయను ఉండడంతో వెంకటరావు మళ్లీ తిరిగి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ గూటికి వచ్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు ఏం జరుగుద్దో వేచి చూడవలసిందే.

**– పినపాకలో... కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయం**

పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 34,129 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుపై ఘన విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉండగా 1,58,978 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# హస్తం హవా

## - ప్రజా ఆదరణ కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు
## - ప్రజా ఆదరణ పొంది ,భారీ మెజారిటీలు సాధించిన కాంగ్రెస్ నేతలు.
## - ఐదుకు ఐదు స్థానాలు గెలిచి సత్తా చాటిన ఖమ్మం జిల్లా.
## - తుమ్మల, పొంగులేటి, భట్టి, మట్టా, మాళ్శోత్ లకు బ్రహ్మరథం పట్టిన ఖమ్మం జిల్లా ప్రజలు.

### ఖమ్మం


తుమ్మల నాగేశ్వరరావు,..... కాంగ్రెస్.... ఖమ్మం నియోజకవర్గం.49,381 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం.


పువ్వాడ అజయ్ కుమార్, (బిఆర్ఎస్)... ఖమ్మం కానిస్టెన్సీ....49,381ఓట్ల తేడాతో ఓటమి.

### పాలేరు


పొంగులేటి శ్రీనివాసరెడ్డి,... కాంగ్రెస్.... పాలేరు నియోజకవర్గం.... 57,231 అత్యధిక మెజారిటీతో విజయం.


కందాళ ఉపేందర్ రెడ్డి,( బిఆర్ఎస్) ..పాలేరు నియోజకవర్గం...57,231 ఓట్ల తేడాతో ఓటమి.

### వైరా


మాళోత్ రాందాస్ నాయక్ ...( కాంగ్రెస్ ) వైరా నియోజకవర్గం ,33069 ఓట్లమెజారీతో విజయం.


బాణోత్ మదన్ లాల్... (బిఆర్ఎస్ ) వైరా నియోజకవర్గం...33069 ఓట్లతో ఓటమి.

### మధిర


మల్లు భట్టి విక్రమార్క,(కాంగ్రెస్) మధిర నియోజకవర్గం..., బి ఆర్ ఎస్ అభ్యర్థి పై 35 457మెజారిటీతో గెలుపు.


లింగాల కమల్ రాజు (బిఆర్ఎస్) మధిర నియోజకవర్గం ,35 457 తేడాతో ఓటమి

### సత్తుపల్లి


డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.19463 ఓట్ల మెజార్టీతో గెలుపు


సండ్ర వెంకట వీరయ్య. సత్తుపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి...19463 ఓట్ల తేడాతో ఓటమి.

**ఖమ్మం, సూర్య బ్యూరో ..**

ఖమ్మం జిల్లాలో హస్తం హవా కొనసాగింది. ఆదివారం జరిగిన కౌంటింగ్ లో హస్తం నేతలు ప్రజాదరణ పొంది, భారీ మెజారిటీలతో విజయం సాధించారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన ప్రజలు, ఆ నేతలను ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి ఇండ్లకు పరిమితం చేశారు. పేదల నేస్తం , హస్తం అనే రీతిలో అడుగడుగునా మెజారిటీలు అందించి, ఆదరించి వారి గొంతుకలను గెలిపించుకున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న పాలేరు, ఖమ్మం, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలను గెలిపించుకొని ప్రజల సత్తాను బి.ఆర్.ఎస్ అధినేతకు చూపించారు. ప్రజలు అంటే ఆడుకునే బొమ్మలనుకున్న కేసీఆర్ కు, బొమ్మలాట అంటే ఎలా ఉంటుందో రుచి చూపించారు. డబ్బులతో ఓట్లను కొనచ్చుని , సంతలో గొర్రెలను కొన్నట్లు ప్రజలను కొనచ్చుని, చూసిన బిఆర్ఎస్ నేతలను, తమకు డబ్బులు లెక్క కాదని, తమకు గౌరవం, ఆత్మ అభిమానం అందించే నేతలే గొప్పని ఓటుతో గుణపాఠం చెప్పారు.

**గెలుపొందిన నేతలు..మెజార్టీలు**

పాలేరులో టిఆర్ఎస్ నేత కందాల ఉపేందర్ రెడ్డిని, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుమారు 57 వేల 231 ఓట్ల మెజారిటీతో ఓడించారు.ఖమ్మం -నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ను, మాజీ మంత్రి, అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు 49 వేల 381 ఓట్ల మెజారిటీతో ఓడించారు. మధిర- కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క తన ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజును 35457 ఓట్ల మెజారిటీతో కోలుకోలేని దెబ్బ కొట్టాడు.

వైరా- బి ఆర్ ఎస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి మదన్ లాల్ పై 33069 ఓట్ల మెజార్టీతో గెలిచి ఇంటికి పంపారు.

సత్తుపల్లి- బి.ఆర్.ఎస్ ఆభ్యర్ధి సండ్ర వెంకటవీరయ్యపై ,కాంగ్రెస్ అభ్యర్థిని మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ 19463 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# మధిరలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు

## -నాలుగో సారి మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా మల్లు భట్టి విక్రమార్క
## -34,529 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిర నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి నాలుగో సారి కూడా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా మల్లు భట్టి విక్రమార్క గెలవడంతోపాటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన మధిరలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, భట్టి విక్రమార్క కు జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో విజయోత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.







# భారీ మెజారిటీతో గెలుపొందిన పాలేరు యమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి బయోడేటా





















**ఖమ్మం, సూర్య బ్యూరో**

**జననం, విద్యాభ్యాసం :** పొంగులేటి శ్రీనివాస రెడ్డి 1965, అక్టోబర్ 28న రాఘవరెడ్డి, స్వరాజ్యం దంపతులకు ఖమ్మం జిల్లా, కల్లూరు మండలంలోని నారాయణపురంలో జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన 1984లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ విద్యను, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్యలో బిఏ డిగ్రీని పూర్తిచేశారు. ఏలూరులోని సీఆర్ రెడ్డి కళాశాలలో ఎల్ఎల్బీ విద్యను పూర్తి చేశారు.

**వ్యక్తిగత జీవితం:** పొంగులేటికి 1992, మే 8న పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన మాధురితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (హర్షారెడ్డి), ఒక కుమార్తె (సప్ని) ఉన్నారు.

**వ్యాపార జీవితం :** 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామోదయ పథకంలో పేరువంచ మేజర్పై క్రాస్వాల్ నిర్మాణం చేశారు. ఆ క్రాస్వాల్ నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్గా మారి ప్రభుత్వం తరపున అనేక నిర్మాణాలు చేశారు. అలా ఉన్నతస్థితికి ఎదుగుతూ వచ్చారు.

**సామాజిక సేవలు :** తల్లిదండ్రుల పేరుతో పీఎస్ఆర్ ట్రస్టు పేరుతో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఆయా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి సమయంలో ఉచితంగా తాగునీరు సరఫరా చేయడం, ఆపదలో ఉన్న వారిని అదుకోవడం, చదువుకునేందుకు స్థోమత లేని విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించడం, క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించడం లాంటి మొదలగు అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు.

**రాజకీయ ప్రస్థానం :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి మీద అభిమానంతో 2013 ఫిబ్రవరి 23న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2014లో జరిగిన 16వ లోకసభ ఎన్నికలలో ఆ పార్టీ తరపున ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుండి పోటీచేసి, టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై 11,974 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అదే సమయంలో తనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు. పార్టీ పొత్తులో భాగంగా భద్రాచలంలో సీపీఎం పార్టీ అభ్యర్థి సున్నం రాజయ్యను గెలిపించారు. పాలేరు ఉప ఎన్నికల సమయంలో 2016 మే 3వ తేదీన సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు అప్పటి టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018లో తెలంగాణ శాసనసభ ఎన్నికలలో, 2019 17వ లోకసభ ఎన్నికలతో పాటు ఇంకా సింగరేణి, ఉమ్మడి ఖమ్మంజిల్లాలో జరిగిన ఎమ్మెల్సీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ నాయకుల గెలుపునకు క్రియాశీలకంగా పనిచేశారు.

**నిర్వహించిన పదవులు :** 2014 సెప్టెంబరు నుండి 2019 వరకు రవాణా, పర్యాటక, సంస్కృతి శాఖ స్టాండింగ్ కమిటీలో సభ్యుల ుగా ఉన్నారు. ఎనర్జీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీలో సభ్యులుగా పనిచేశారు.

**తిరుగుబాటు :** ఏడేళ్లుగా పార్టీలో విధేయతగా ఉంటూ పార్టీ అభివృద్ధితో పాటు ఆయా ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తనకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆరోపణతో 2023 జనవరి 1వ తేదీ నుంచి తనతో పాటు తన అనుచరులు కేసీఆర్ పై తిరుగుబాటు జెండాను ఎగురవేశారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజక వర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ ఏప్రిల్ 10వ తేది 2023న బీఆర్ఎస్ పార్టీ కేంద్రకమిటీ నాయకత్వం పొంగులేటి శ్రీనివాస రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన జారీచేసింది.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలది చారిత్రాత్మక తీర్పు....

## -పాలేరులో భారీ మెజార్టీ అందించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కారాలు....

## -సుపరిపాలన అందించి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకుంటా... పొంగులేటి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాలో భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం వెల్లడించిన ఫలితాల్లో 57,231వేల భారీ మెజారిటీతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి పై 21 రౌండ్లు పూర్తయ్యేసరికి 102762 ఓట్లతో ఎవరూ ఊహించని రీతిలో ఘన విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డికి 56,162 ఓట్లు పోలయ్యాయి. కందాళ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి తరువాత బీఆర్ఎస్ లో చేరారు. పొంగులేటి గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా గెలిచారు.

**ఖమ్మం నియోజకవర్గంలో 17వ రౌండ్ పూర్తి**

అనంతరం బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకొని 7 సంవత్సరాలు కొనసాగిన పొంగులేటికి ఆ పార్టీలో తగిన గుర్తింపు లభించలేదు. ఇటీవల గులాబీ పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పొంగులేటిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో భాగంగా ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో ఖమ్మంలో ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేట్ తాకనివ్వను అని బీఆర్ఎస్ అధిష్టానానికి సవాల్ విసిరారు. చివరకు అన్న మాటను పొంగులేటి నిలబెట్టుకున్నాడు. దీంతో పొంగులేటి గెలుపు పట్ల ఆయన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కూసుమంచి మండల కేంద్రలోని బస్టాండ్ సెంటర్ వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు.

# బోనకల్‌లో కాంగ్రెస్ విజయోత్సవం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :**

ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో రాష్ట్రంతో పాటు మధిర నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడంతో బోనకల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. భట్టి విక్రమార్క నాలుగోసారి వరుసగా విజయం సాధించడం పట్ల ఆనందంతో రంగులు చల్లుకుని, టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కావలసిన మ్యాజిక్ ఫిగర్ సాధించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం,కాంగ్రెస్, వైయస్సార్ టిపి జెండాలతో బైకులపై ర్యాలీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# ఖమ్మం నియోజకవర్గంలో విజయడంక మోగించిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

**-సంబరాల్లో మునిగి తేలిన తెలుగు తమ్ముళ్లు**

**-రఘునాథపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 3 ఖమ్మం నగరం, ఖమ్మం నియోజకవర్గం, రఘునాథపాలెం మండలం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు గెలుపొందిన తరుణంలో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మ నాగేశ్వరరావు తమ సమీప ప్రత్యర్థి పువ్వాడ అజయ్ పై 50,130 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేతిరెడ్డి హరీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఖమ్మం జిల్లా చంద్రబాబు బాబు అడ్డా తెలుగుదేశం



అడ్డా అని సైకో పోవాలి బాబు రావాలని తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు రఘునాథ పాలెం మండల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు తారా దేవి తుమ్మల విజయాన్ని కాంపిస్తూ ప్రచారం నిర్వహించి తుమ్మల విజయం కోసం తారా దేవి పాటు పడ్డారు తుమ్మల నామినేషన్ వేసిన సందర్భంగా తారా దేవి తుమ్మల గెలుపు కోసం నవయుగ యజ్ఞం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం జిల్లా నలుమూలల కాంగ్రెస్ కార్యకర్తలు తెలుగుదేశం కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

# మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కాంగ్రెస్ పార్టీ విజయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. 15 సంవత్సరాల తర్వాత సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కాంగ్రెస్ జెండా ఎగరడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో ఆనందానికి అవదులు లేకుండా పోయింది. సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి మహిళా శాసన సభ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో మట్టా రాగమయి విజయ సాధించడంతో పెనుబల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆస్వాదించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఘన విజయం సాధించడంతో పెనుబల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలో నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,





సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరావు, భుక్యా కృష్ణవేణి, వంగా విజయ కుమారి, వంగా దామోదర్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, అలుగోజు చిన్న స్వామి,వంగ ఝాన్సీ నిరంజన్ గౌడ్, దొంతు మాధవరావు, బాషా, పంతంగి వెంకటేశ్వరావు, అబ్బాస్, మల్లెల రాజా, పొట్రూ వెంకటేశ్వరరావు, బానోతు కృష్ణ, పోతురాజు కిషోర్, ఆదినారాయణ, పాల్గొన్నారు.

# ఉరిమే ఉత్సాహం

**- అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో నూతనోత్తేజం**

**- కేక్‌కటింగ్‌లు, బాణసంచా మోతలు**

**- రూరల్ గ్రామీణ ప్రాంతాల్లో అన్నిచోట్లా విజయోత్సవాలు**






**సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం రూరల్**

కాంగ్రెస్ కార్యకర్తల విజయోత్సవం ఆదివారం అసెంబ్లీ ఫలితాలో పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించగా ప్రాంతాల్లో విజయంతో ఆనందోత్సాహాలను పరస్పరం పంచుకుంటూ పొంగిలేటి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. సాధారణంగా రూరల్ మండల ఉండే ఈ తరహా సందడి గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలుగా కేక్ కటింగ్‌లు, బాణసంచాలు పేల్చడం, వైస్సార్ విగ్రహాలకు నివాళులు వంటి కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. గురువారం రాత్రికే పాలేరులో కాంగ్రెస్ గెలుపుపై స్పష్టత వచ్చింది. ఢీ అంటే ఢీ అనేలా ఉన్నప్పటికీ కొంతమేర కాంగ్రెస్ అభ్యర్థి పొంగిలేటి కు ఆధిక్యం కన్పించింది. ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో కాంగ్రెస్ విజయం సాధించి ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెంచింది. కాగా అనుకూల ప్రజలు తీర్పు ఇవ్వడంతో వచ్చే ఎంపీ ఎమ్మెల్సీ గ్రామీణ సర్పంచుల ఎన్నికలలో ఇలాంటి ఫలితాలే తథ్యం పొంగిలేటి అభిమానులు ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ లోని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం పేదలకు పనిచేయడం కోసమే ఉంటుందన్నారు. బైక్ ర్యాలీలతో హోరెత్తించిన కార్యకర్తలతో ఆయాచోట్ల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు...

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయోత్సవ సంబురాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పాలేరు లో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించటంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు.మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. కేక్ ను కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు భద్రయ్య,మైశా శంకర్,చెరువు స్వర్ణ, సీతారా ములు,జెర్రిపోతుల సత్యనారాయణ, గూడవల్లి రాంబ్రహ్మం, దగ్గుల అంజిరెడ్డి,జెర్రిపోతుల అంజిని, వంగవీటి నాగేశ్వరరావు,క డియాల నరేష్,నరసింహారావు, బ్రహ్మం, రాంబాబు పాల్గొన్నారు. ముజ్జిగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఏగినాటి లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. దానితోపాటు వివిధ గ్రామాలలో విజయోత్సవం ను అంగరంగ వైభవంగా న్విహించారు.

# భార్యను గెలిపించుకున్న భర్త

**- భర్త కన్నీటిని తూడ్చిన ఎం.ఎల్.ఏ**

**-ఆనందం పట్టలేక కన్నీళ్ళతో భార్యను కౌగలించుకొని కన్నీళ్ల పర్వంతమైన దయానంద్..**

**-మనం గెలిచామండీ అనడంతో ముద్దుపెట్టి ప్రేమ చూపిన భర్త**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

భార్య ఎమ్మెల్యేగా విజయం సాధించటంతో భావోద్వేగానికి గురైన భర్త ఆమెను కౌగిలించుకొని ఆనందంతో కన్నీళ్ల పర్వంతమైన సంఘటన ఆదివారం ఖమ్మంలో చోటుచేసు కుంది.వివరాల్లోకి వెళ్లితే కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ భార్య రాగమయి సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. దాదాపు 20 వేల మెజార్టీతో విజయం సాధిం చిన ఆమె కౌంటింగ్ హాలు నుంచి బయటకు వచ్చి గెలిచామండి అంటూ భర్తను హత్తుకోవడంతో భావోద్వాకానికి గురైన దయానంద్ కళ్ళల్లో నీళ్లు తిప్పుకుంటూ ముద్దులతో ముంచెత్తారు. బహిరంగంగా ఈ సంఘటన జరగడంతో చూసిన వారంతా ఆశ్చర్యపోయారు.

# కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి గొప్ప తీర్పునిచ్చిన తెలంగాణ ప్రజలు

## -కూరపాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 3 ఖమ్మం నగరం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి గొప్ప తీర్పునిచ్చారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు ఒక పత్రిక ప్రకటన లో తెలియజేశారు ఒక గొప్ప మార్పు కోసం ఈ రాష్ట్రంలో జరిగిన ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను అదేవిధంగా తెలంగాణలో మొదటగా ఖమ్మం నుండి కాంగ్రెస్ పార్టీకి అవుట్రైట్ గా మద్దతు పలికిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు మా నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారకులైన కెసిఆర్ కేటీఆర్ లకు వచ్చిన ఫలితాలు బుద్ధి చెప్పినట్లుగా భావిస్తున్నాము ఈ తీర్పు ప్రజల తీర్పు



ప్రజల విజయం న్యాయం గెలిచిందని ధర్మానికి ప్రజలు పట్టం కట్టారని గెలిచిన అభ్యర్థులందరూ ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యముగా తుమ్మల, బట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి పూర్తిస్థాయిలో కృషి చేస్తారని ఉమ్మడి జిల్లా నుండి గెలిచిన శాసన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు కేతినేని హరీష్ గుత్త సీతయ్య, నగర అధ్యక్షులు వద్దే%శీ% విజయ్ నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంగ్రెస్ విజయోత్సవం

## -సందడి చేసిన యువజనం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకి రావటం వైరా నియోజకర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి మాలోత్ రాందాస్ నాయక్ గెలుపుతో కారేపల్లి మండలంలోనికాంగ్రెస్ శ్రేణులలో నూతనోత్సవాన్ని నింపింది. గెలుపును ఆస్వాదిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోవీ) ఆధ్వర్యంలో కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, తులిశ్యాతండా, భాగ్యనగర్తండాసలో బాణాసంచా కాల్చీ రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు పంచుతూ సంబురాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు మోటర్ సైకిళ్లపై ర్యాలీగా తిరుగుతూ కేరింతలతో సందడి చేశారు. ఈసందర్భంగా తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్(టోనీ)లు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుతో పేదల ప్రభుత్వం వచ్చిందన్నారు. నిరంకుశ పాలన నుండి ప్రజలకు విముక్తి లభించిందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డ్కెరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌మనియార్, పొలగాని శ్రీనివాస్, సపావట్ నాగులు, గుగులోత్ భీముడు, వాంకుడోత్ గోపాల్, పాలిక లింగయ్య, భూక్యా రాంచందర్, ఇమ్మడి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి చరిత్రలో తొలిసారిగా...

## - మహిళకు పట్టం
## - ఎమ్మెల్యేగా మట్టా రాగమయి ఘన విజయం
## - సంబరాల్లో మునిగి తేలుతున్న కాంగ్రెస్ శ్రేణులు
## -మట్టా శిబిరంలో నెలకున్న కోలాహారం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్...**



సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ సభ్యురాలుగా మట్టా రాగమయి ఘన విజయం సాధించారు. అధికార పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర ఆశలపై ప్రజలు నీళ్లు చల్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. సత్తుపల్లి చరిత్రలో మహిళ ఎమ్మెల్యేగా మట్ట రాగమయి ఎన్నికై రికార్డు నెలకొల్పారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై 19,464 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది. నియోజకవర్గం ప్రజలు మట్ట రాగమయి కి జై కొట్టారు. కౌంటింగ్ మొదలైన తొలి రౌండ్ నుండి ఆదిక్యం కొనసాగిస్తూ విజయం దిశగా దూసుకు పోయింది. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టిన సత్తుపల్లి ప్రజలు 15 సంవత్సరములు తర్వాత కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. మట్టా దయానంద్ 2014 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ తరఫున పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య చేతిలో స్వల్ప మెజార్టీతో ఓటమిపాలయ్యారు. అనంతరం అనూహ్య పరిణామాలతో ఈ ఎన్నికల్లో మట్ట దయానంద్ సతీమణి మట్ట రాగమయి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ సాధించి ప్రజల ముందుకు వెళ్లి గతంలో నియోజకవర్గంలో మట్టా కుటుంబం చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, ప్రభుత్వ, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారంలో దూసుకుపోయి ప్రజల్లో బలంగా తీసుకువెళ్లి ప్రజలను మెప్పించి బలమైన ప్రత్యర్థి వెంకట వీరయ్యపై విజయం సాధించారు. అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరు నెలల నుండి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. మూడు సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సాహంతో మునిగి తేలుతున్నారు. నియోజకవర్గంలో నీ మండలాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అఖండ విజయం సాధించిన మట్టా రాగమయి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మహిళా నేతగా తొలిసారి మహిళ రాజకీయ రంగ ప్రవేశం చేసి బలమైన ప్రత్యర్థి పై విజయం సాధించి సత్తుపల్లి చరిత్రలో రికార్డు నెలకొల్పిన మక్తరాగమయికి పలువురు అభినందనలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆస్వాదిస్తున్నారు.

# వైరాలో అంబురాన్నటిన సంబురాలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఆరు గ్యారంటీలు, మార్పు కావాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ తన ప్రత్యర్థి బారస అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పై 33069 ఓట్ల మెజార్టీతో విజయం సాధించటంతో నియోజకవర్గంలో సంబరాలు అంబురాన్ని అంటాయి. నియోజవర్గంలోని ప్రతి గ్రామంలో అభిమానులు డీజే పాటలతో బాణాసంచా పేల్చుతూ ఘనముగా విజయోత్సవ ర్యాలిని నిర్వహించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అన్వర్,టీడీపినాయకులు గింజుపల్లిజనార్దన్, అంజీరావు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# పేలుడుతో కంపించిన భూమి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3) మండలంలో ఆదివారం ఉదయం 9.10 గంటల సమయంలో పెద్ద పేలుడుతో భూమి కంపించింది. కారేపల్లి, విశ్వనాథపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం ప్రాంతాల్లో పేలుడు భూమి కంపనలు చోటుచేసుకోవటంతో గ్రామస్తులు ఉలికి పడ్డారు. పేలుడు ఎక్కడి నుండి వచ్చింది. భూమి ఎందుకు కంపించిందో సమాచారం తెలుసుకోవటానికి అనేక మంది ప్రయత్నించారు. సమీపంలో మాధారం డోలమైట్ మైన్స్ లో ఆదివారం సెలవు కావటంతో బ్లాస్టింగ్ జరపలేదని అధికారులు సమాచారం ఇచ్చారు. అధికారులు ఎన్నికల కౌంటింగ్ లో ఉండటంతో కంపనల సమాచారం తెల్వలేదు. కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు భూకంపం వచ్చిందని అంటున్నారు. పేలుడు భూ కంపనలు ఎక్కడ నుండి వచ్చాయనే విషయం తేలాల్సి ఉంది.

# ఏన్కూర్‌లో కాంగ్రెస్ కార్యకర్తల విజయోత్సవాలు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ ):**

ఆదివారం వెలువ డుతున్న అసెంబ్లీ ఫలి తాల నేపథ్యంలో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్నిచోట్ల విజయ దుందుభి మోగిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ కార్యకర్తలు ఆనందోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోతు రాందాస్ నాయక్ 33000 వేలకు పైగా మెజార్టీతో అధికార పార్టీ అభ్యర్థి పై లీడింగ్లో ఉండడంతో నియోజకవర్గ పరిధిలోని ఏన్కూర్ మండలంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఏన్కూర్ ప్రధాన సెంటర్ తో పాటు గార్ల ఒడ్డు, నాచారం, తిమ్మారావుపేట, లింగన్నపేట, తదితర గ్రామాల్లో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం భారీ బాణసంచా పేల్చి రంగులు చల్లుకొని అభిమానాన్ని చాటుకున్నారు.

# జయహెూ జారే...అందరివాడిని ఆదరించిన ప్రజలు..

**– మండలంలో వార్ వన్ సైడ్..**
**– మాస్టారును వరించిన..యంఎల్ఏ కుర్చీ**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మండల ప్రజాలు అనూహ్య తీర్పును ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని ప్రకటించినప్పుడే మండల ప్రజలు మఇండ్ లో ఫిక్స్ అయ్యి అభ్యర్థి జారే ఆదినారాయణ ను గెలిపించాలానే బలంగా ఉన్నట్లు తీర్పు వచ్చాక కానీ అర్థం కాలేదు. బీఆర్ యస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరికత జారేపై ఉన్న అభిమానం ఒక్కసారిగా ప్రజలు ఓటు ద్వారా బదులిచ్చారు మండలంలో వార్ వన్ సైడ్ అయ్యి హస్తం గుర్తును గెలిపించాలని డిసైడ్ అయ్యారు. మారు మూల ప్రాంతాల సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణను యంఎల్ ఏగా చూడాలని, యంఎల్ ఏని చెయ్యాలని దృఢ సంకల్పంతో ప్రజలు ఓటు వేసి అశ్వరావుపేట నియోజకవర్గంలో పోటీచేసిన ఏ అభ్యర్థి గెలవ



నటువంటి అత్యధిక మెజారిటీతో గెలుపొంది ఆయన నమ్ముకున్న అభిమానుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల ప్రజలందరూ ఆయనతో నడిచి జయహెూ జారే అంటూ మంచి ఫలితాలను అందించారు. అధిష్టానం జారేను అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండే కాకుండా నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరైన జారే ఆదినారాయణ ప్రజల హృదయాలలో చెరగని ముద్రను వేసుకొని నేడు ఎమ్మెల్యేగా గెలుపొందారంటే ఆయన శ్రమ, కృషి పట్టుదల ప్రజాసేవ ఎంతో ఉంది. అన్నీ కలిసి వచ్చి త్వరలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న జారే ఆదినారాయణకు మండల ప్రజల ఆశీస్సులు, పార్టీ అధిష్టానం నమ్మకం పుష్కలంగా ఉన్నాయి. మార్పు కోరుకున్న ప్రజలు అభివృద్ధి కూడా జరుగుతుందని నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన జారే ఆదినారాయణ మండలంలో తిష్ట వేసుకున్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మరింత చేరువై ప్రజాక్షేత్రంలో తిరుగులేని ఎమ్మెల్యేగా పేరు ప్రతిష్టలు పెంచుకోవాలని ఆశిద్దాం.

## ప్రజల సహకారంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

**– హర్షం వ్యక్తం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారీ మెజారిటీతో గెలిచిన కునంనేని

**– శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి కునంనేని సాంబశివరావు గెలుపుకి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ సైనికులకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన కూనంనేని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గంలో అరాచక రాష్ట్రంలో అరాచక పాలనకు చరన గీతం పాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర ప్రజల సంక్షేయమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలియజేశారు.



## నోటు ముందు ప్రజాభిమానం తలవంచింది

**– కాంగ్రెస్ తాజా ఎమ్మెల్యే పోదెం వీరయ్య....**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం తాజా మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రెండుసార్లు ములుగు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన పరిస్థితులు కారణంగా 2018 ఎన్నికలలో భద్రాచలం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయాలని కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. కేవలం 15 రోజుల ముందే ప్రచారం ప్రారంభించిన ఆయన సొంతవాడిలా కలిసిపోయి భద్రాచలం నియోజకవర్గ ప్రజల మనస్సులో చోటు సంపాదించుకొని అందరివాడు అనిపించుకున్నాడు. పదివేలకు పైగా మెజార్టీతో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరావుపై విజయ దుందుభి మోగించారు... బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షా ఎమ్మెల్యే వీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి నిధులు ఇవ్వలేదు... కనీసం భద్రాచల ప్రాంత అభివృద్ధికి,కరకట్ట పొడిగింపు, గోదావరి వరద బాధితులకు ఎత్తైన ప్రదేశాలలో పక్క గృహాలు నిర్మాణం చేయలేదు.... భద్రాచలం అభివృద్ధికి కొరకు కెసిఆర్ ప్రకటించిన హామీలైన అమలు చేయలేని అలుపెరుగని పోరాటం చేశారు... బరాస గూటికి రాలేదనే కక్షతో కేసీఆర్ వీరయ్యను ఇబ్బందుల గురి చేశారు.. ఈసారి ఎన్నికల్లో వీరయ్య గెలుపు నల్లేరుపై నడకే అనుకున్నారు.. మీరే గెలిస్తే మంత్రి పదవి వస్తుంది ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని భావించారు. కానీ నోటు ముందు వీరయ్యకు ఉన్న అభిమానము తలవంచక తప్పలేదు. ప్రభుత్వంలో ఉన్న పార్టీకి ఓటు వేస్తే భద్రాద్రి అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంత ప్రజలు నమ్మారు, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆ పార్టీ అభివృద్ధికి పట్టం కట్టారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేయించుకుంది. కెసిఆర్ కోట్లాది రూపాయల ఆఫర్ చేసిన నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి గెలిపించిన ప్రజలే దేవుళ్ళుగా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి జిల్లాలోని అందరు శాసనసభ్యులు కేసీఆర్ ఆఫర్లకు చిక్కిన వీరయ్య మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉండి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తూన్న భద్రాచలం తాజా మాజీ ఎమ్మెల్యేవీరయ్య కాంగ్రెస్ పార్టీకే అంకితమయ్యారు.

## అంబరాన్ని అంటిన సంబరాలు

**మాజీ ఎంపీటీసీ బాదావత్ వెంకన్న ఆధ్వర్యంలో బాణసంచా...**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సాంబశివరావు భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆదివారం సిపిఐ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ప్రజలు సరైన నాయకున్ని ఎన్నుకున్నారని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి మాజీ ఎంపిటిసి బదావత్ వెంకన్న ఆధ్వర్యంలో ఎన్‌కెనగర్ బాధవత్ తండా పంచాయతీలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, సీనియర్ నాయకులు, వార్డు మెంబెర్‌లు బాధవత్ రాములు, రాంజీ, నంద, రంగ, మురళి, అప్పారావు, చారి, మహిళలలు పాల్గొన్నారు.

## కోరం కనకయ్య గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ డాక్టర్ జి.రవి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ భవన్ లో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ 5 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలన కోసం శ్రమించి పార్టీని బలోపేతం చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయానికి కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు, నియోజకవర్గ వ్యాప్తంగా తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన పాదాభివందనాలతో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో అన్నం సత్యనారాయణ, తిరుమల్, బియేన్ గోపాల్,దారవత్ కృష్ణ, గొడుగు వేణు,వర్మ, ఆనంద్, రవి, శ్రీనివాస్, అరవింద స్వామి, మోహన్ రావు, ఖాదర్ బాబు, పాషా తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## దళిత విమోచన సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవం జరుపుకున్న మోజేష్

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి మోజస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవాలను పురస్కరించుకొని ఆల్ ఇండియా చైర్మన్ గొల్లపల్లి దయానంద్ ఆదేశానుసారం తో శనివారం కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. ఆదివారం స్థానిక గోవింద్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మోజెస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు 10 ఏళ్ల కెసిఆర్ పాలన పై వ్యతిరేకతను ప్రకటిస్తూ మార్పు రావాలని కాంగ్రెస్ కావాలని కోరడంతో యావత్తు రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీచిందన్నారు. ఎమ్మెల్యేలకు మంత్రులకు అపాయింట్మెంట్ ఇవ్వని కెసిఆర్ సామాన్య ప్రజలకు కష్టాలు వస్తే ఏం చూస్తాడని ఏం అపాయింట్మెంట్ ఇస్తాడని ఆయన ప్రశ్నించారు. అహంకారంతో కూడిన కెసిఆర్, కేటీఆర్, హరీష్, కల్వకుంట్ల కవిత కుటుంబ పాలన అవినీతి పై ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ అహంకారంతో ప్రవర్తించిన మూలంగా కొంతమంది ఎమ్మెల్యేల అహంకార ధోరణి వల్ల రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోయింది అన్నారు. కొత్తగా అధికారంలోకి వస్తున్న రేవంత్ రెడ్డి కానీ బట్టి విక్రమార్క కానీ రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను చిత్తశుద్ధిగా అమలు చేయాలన్నారు. ఇల్లందులో కోరం కనకయ్య విజయం ప్రజా విజయమని ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానంతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో కోరం కనకయ్య ను గెలిపించారన్నారు. కోరం కనకయ్య ఫోన్ లో గాని వ్యక్తిగతంగా గాని అడిగిన వారిపై మాట్లాడాలని, రోజు ప్రజలకు సమస్యలపై అవకాశం ఇచ్చే విధంగా ఒక రెండు గంటల పాటు తన ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గణేష్, బాణతి జ్యోతి, ఆర్ లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

